## బీఆర్ఎస్‌తోనే కులవృత్తిదారుల అభివృద్ధి

మరిపెడ, అక్టోబర్ 8: సమైక్య పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని కులవృత్తుల వారికి ఉపాధి కరువై పట్టణాలకు వలస వెళ్లి దుర్భర జీవితం అనుభవించారని, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తూ కులవృత్తిదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని బీసీ సెల్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని ఎర్జర్ల గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రకటించి ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు. అందులో పొందుపర్చిన రేషన్‌కార్డు ఉన్న వారికి సన్నబియ్యం, రూ.400కే గ్యాస్, రైతుబంధు రూ.16వేలు, అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేలు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.15లక్షలకు పెంపు, అగ్రవర్ణ పేదలకు నియోజకవర్గ కేంద్రాల్లో గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గొల్ల కురుమలు, చేనేత, గీత, మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ తోడ్పాటుతో పల్లెల్లో ఉపాధి కలిగిందని, దీంతో కులవృత్తులకు పునర్జీవం పోసినట్లు అయిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే డీఎస్ రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందన్నారు. స్థానికేతరులకు నియోజకవర్గంలో చోటు లేదన్నారు.



ఎర్జర్లలో ప్రచారం చేస్తున్న శ్రీను, నాయకులు



కరపత్రాలు అందించి ఎన్నికల ప్రచారం చేస్తున్న సత్యనారాయణరెడ్డి

## రెడ్యానాయక్‌తోనే సమగ్రాభివృద్ధి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

మరిపెడ, అక్టోబర్ 8: డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి రెడ్యానాయక్‌తోనే సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం తానంచర్ల గ్రామంలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు తారు రోడ్డు, మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత రెడ్యాకు దక్కిందన్నారు. పాలేరు, ఆకేరు వాగులపై 42 చెక్‌డ్యాంలు నిర్మించారని, దీంతో గణనీయంగా భూగర్భజలాలు పెరిగాయన్నారు. కాళేశ్వరం జలాలను చివరి ఆయకట్టు వరకు తీసుకొచ్చి చెరువులను నింపినట్లు పేర్కొన్నారు. స్థానికేతరులకు నియోజకవర్గంలో చోటు లేదన్నారు. ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌కు భారీ మెజార్టీ కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దిగజర్ల శ్వేత ముఖేశ్, రావుల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



చిన్నగూడూరు: బైక్‌ర్యాలీగా తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



డోర్నకల్: డీఎస్ రెడ్యానాయక్ నామినేషన్‌కు వెళ్తున్న పార్టీ నాయకులు

# రెడ్యానాయక్ నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దంతాలపల్లి, నవంబర్ 8: బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ బుధవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నామినేషన్ వేయనున్న సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. రెడ్యా గెలుపు తథ్యమని, మెజార్టీయే లక్ష్యమని, ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

### తరలివెళ్లిన డోర్నకల్ నాయకులు

డోర్నకల్: బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ నామినేషన్‌కు మున్సిపాలిటీ, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాట్లాడుతూ సీఎం కేసీఆర్, రెడ్యానాయక్ నియోజకవర్గంలో ప్రతి గడపకూ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, జడ్పీటీసీ పొడిశెట్టి కమలా రామనాథం, ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, మండల కోఆప్షన్ షేక్ లాలూమియా, వార్డు కౌన్సిలర్లు పోటు జనార్దన్, బోరగళ్ల శరత్ బాబు, బాసిక అశోక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రాంభద్రం, అజిత్ మియా, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

కురవి, నవంబర్ 8: బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య అన్నారు. మండలంలోని నల్లెల్ల గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నామినేషన్‌కు బయల్దేరిన బైక్ ర్యాలీని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీలు గ్రామాల్లో తిరుగుతున్నాయని, ప్రజలను మభ్యపెట్టే వారికి తగిన రీతిలో సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. లబ్ధిదారులను ఒకటికి రెండుసార్లు కలిసి ఓటు అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణమూర్తి, గ్రామ కోఆర్డినేటర్ చంద్రారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కురవి: మరిపెడలో రెడ్యానాయక్ నామినేషన్‌కు జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న లాలయ్య

### సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

నర్సింహులపేట, నవంబర్ 8: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, వాటికి ప్రజల్లో మంచి ఆదరణ వస్తున్నదని పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. బుధవారం డోర్నకల్ అభ్యర్థిగా డీఎస్ రెడ్యానాయక్ నామినేషన్ సందర్భంగా మండల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరోసారి ఆదరిస్తే ప్రతి కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు టేకుల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మెరుగు శంకర్ గౌడ్, గుగులోత్ రవి, అనిల్, మధురెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకన్న, కిషన్‌నాయక్, యాకన్న, సురేశ్, రమేశ్‌రెడ్డి, రామన్న, చంద్ర శేఖర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి రెడ్యానాయక్ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. చిన్నగూడూరులో బైక్‌ర్యాలీ నిర్వహించి నామినేషన్‌కు వెళ్లారు.



నర్సింహులపేట: మరిపెడకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



దంతాలపల్లి: నామినేషన్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జేఎన్ఎస్‌లో బాక్సింగ్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 8: డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్స్ పురుషుల బాక్సింగ్ ఎంపికలు బుధవారం జేఎన్ఎస్‌లోని బాక్సింగ్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. 60 మంది క్రీడాకారులు పాల్గొనగా, సీనియర్ బాక్సర్ డాక్టర్ సీహెచ్ సుభాష్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13, 14న హైదరాబాద్ జిల్లాలో జరుగున్న అంతరాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్ల సురేందర్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడు రవీందర్‌కుమార్ అభినందించారు.

## ప్రభుత్వ దవాఖానల్లోనే మెరుగైన వైద్యం

డోర్నకల్, నవంబర్ 8: ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందుతున్నదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సద్విజ అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో 12 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందించి మాట్లాడారు. సర్కారు దవాఖానలో కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ కౌన్సిలర్ శ్రీవాణి, ఆశ వర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.



గర్భిణికి న్యూట్రిషన్ కిట్టు అందిస్తున్న డాక్టర్ సద్విజ

## ప్రలోభాలకు దూరంగా ఉండాలి

### మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్

డోర్నకల్, నవంబర్ 8: ఎన్నికల్లో ప్రలోభాలకు దూరంగా ఉండి ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ అన్నారు. బుధవారం డోర్నకల్ రైల్వే స్టేషన్ సెంటర్‌లో కళాజాత బృందంతో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాయితీతో నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. డబ్బు, మద్యానికి లోబడి ఓటు వేయవద్దని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలువాలని కాంక్షిస్తూ మున్సిపల్ కేంద్రానికి చెందిన కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్‌రెడ్డి, కార్యకర్తలు బుధవారం హరిహర క్షేత్రంలో అయ్యప్ప మండల దీక్ష ధరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్స్ మహేశ్వర్, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, కళాజాత బృంద సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఓటు హక్కుపై అవగాహన కలిస్తున్న కళాజాత బృందం